

నేటి పత్రిక
# ప్రజా వార్త
NETI PATRIKA PRAJA VARTHA

తెలుగు వారపత్రిక

TELUGU ONLINE DIGITAL NEWS PORTAL & ONLINE CHANEL
Prajavatha-Online Telugu News
http://www.prajavartha.com
వీక్షించండి.. చదవండి.. చెప్పండి..

విజయవాడ తేదీ: 8 - 15 మే 2023 ఎడిటర్ : కొండూరి శ్రీనివాసరావు సంపుటి : 2 సంచిక : 48 పేజీలు : 4, వెల: రూ.5


# చుక్కల భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం : సీఎం జగన్



**నెల్లూరు, నేటి పత్రిక ప్రజావార్త :**

"రైతు బాగుంటేనే.. రాష్ట్రం బాగుంటుందని నమ్మిన ప్రభుత్వం మనది. నా ప్రతి అడుగులోనూ రైతు సంక్షేమం ఉంటుంది. భూమితో వారికున్న అనుబంధం తెలిసిన వ్యక్తిగా రైతన్నలకు మేలు చేసే కార్యక్రమాలను చేస్తున్నాం.

రాష్ట్రవ్యాప్తంగా 97 వేలకుపైగా రైతు కుటుంబాలకు మంచి చేస్తూ చుక్కల భూములపై సర్వ హక్కులు కల్పించే కార్యుక్రమానికి శ్రీకారం చుట్టాం" అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలిలో చుక్కల భూముులపై రైతులకు హక్కుపత్రాలపంపిణీ సందర్భంగా నిర్వహించిన సభలో సీఎం మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు లక్ష కుటుంబాలకు మేలు చేస్తూ దేవుడి దయతో ఇవాళ మరో మంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. 2,06,171 ఎకరాల చుక్కల భూములకు సంబంధించి రెవెన్యూ రికార్డుల్లో తగిన మార్పులు చేసి రైతులకు సర్వ హక్కులు కల్పిస్తూ రిజిస్ట్రేషన్ చట్టం సెక్షన్ 22-ఏ నుంచి వాటిని తొలగిస్తూ మంచి చేస్తున్నాం. ఇన్నాళ్లూ 22-ఏలో ఉన్న ఈ భూముల రిజిస్ట్రేషన్ విలువ దాదాపు రూ.8 వేల కోట్లు. బయట వీటి మార్కెట్ విలువ కనీసం రూ.20 వేల కోట్లు ఉంటుందన్నారు.

చుక్కల భూముల యజమానులు నిషేధిత జాబితా నుంచి డీనోటిఫై చేయించుకునేందుకు గత ప్రభుత్వ హయాంలో పడ్డ కష్టాలను నా సుదీర్ఘ పాదయాత్రలో స్వయంగా చూశా. ఒక్క నెల్లూరు జిల్లాలోనే 43 వేల ఎకరాలు, పక్కనే ఉన్న ప్రకాశం జిల్లాలో మరో 37 వేల ఎకరాలు, కడప, అన్నమయ్య జిల్లాల్లో 22 వేల ఎకరాల చుక్కల భూములున్నాయి. చిత్తూరు జిల్లాలోనూ ఇదే పరిస్థితి నెలకొందన్నారు. కార్యాలయాలు, కోర్టుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, ఒక్క రూపాయి కూడా ఎవరికీ లంచాలు ఇవ్వాల్సిన పని లేకుండా కలెక్టర్ల ద్వారా ఈ భూములన్నీ గుర్తించామన్నారు.

22-ఏ నిషేధిత జాబితా నుంచి చుక్కల భూములకు విముక్తి కల్పిస్తూ రెవెన్యూ రికార్డుల్లో మార్పులు చేసి 2 లక్షల ఎకరాలకు చెందిన దాదాపు లక్ష రైతు కుటుంబాలకు మంచి చేస్తూ వారికి ఈ భూములపై పూర్తి హక్కులు కల్పిస్తున్నామన్నారు. చుక్కల భూముల మాదిరిగానే సమస్యలు ఎదుర్కొంటున్న షరతులు గల పట్టా భూములు మరో 35 వేల ఎకరాలకు సంబంధించి 22 వేల మంది రైతులకు మేలు చేస్తూ ఆర్నెళ్ల క్రితమే అవనిగడ్డ నియోజకవర్గంలో అందించామన్నారు. ఎప్పుడో వందేళ్ల నాటి భూముల సర్వే తర్వాత రికార్డులు అప్‌డేట్ కాకపోవడంతో గ్రామాల్లో నెలకొన్న విభేదాలు, వివాదాలను శాశ్వతంగా పరిష్కరించే లక్ష్యంతో దేశంలో ఎక్కడా జరగని విధంగా మన రాష్ట్రంలో సమగ్ర సర్వే చేపట్టామన్నారు. కేంద్రం ఎంఎస్‌పీ ఇవ్వని పంటలకు సైతం కనీస మద్దతు ధర ప్రకటించి ఆర్బీకేల్లో బోర్డులు ఏర్పాటు చేశాం. రైతన్నల కోసం మన ప్రభుత్వం ఇన్ని మంచి కార్యక్రమాలు చేస్తుంటే కొందరు ఓర్వలేకపోతున్నారన్నారు. ఈరోజు రాష్ట్రంలో జరుగుతున్నది కులాల మధ్య యుద్ధం కాదు. క్లాస్ వార్ జరుగుతోంది. పేదవాడు ఒకవైపు, పెత్తందారీ మనస్తత్వం ఉన్నవారు మరోవైపున యుద్ధం జరుగుతోందన్నారు. పేదల ప్రతినిధిగా ఇక్కడ మీ జగన్ ఉన్నాడు. పేదరికం నుంచి ఎలా బయటకు తేవాలని మీ బిడ్డ అడుగులు వేస్తున్నాడు. మన పిల్లలు ఇంజనీర్లు, డాక్టర్లు కావాలి. నైపుణ్యం ఉన్న వ్యక్తులుగా మారాలని చదువులపై పెట్టుబడులు పెడుతు న్నాం. హ్యూమన్ క్యాపిటల్ ఇండెక్స్‌లో మన రాష్ట్రం దేశానికే దిక్సూచి అవుతుంది. నైపుణ్యం ఉన్నవారు లేక జర్మనీ ఇబ్బంది పడుతోందని ఓ ఆర్టికల్ చదివా. నిపుణులైన మానవ వనరులు ఉండాలంటే ఒక విత్తనం పడి వృక్షం కావాలి. మీరంతా ఒక్కటే గుర్తు పెట్టుకోండి. మీ ఇంట్లో మంచి జరిగిందా..? లేదా..? అన్నది మాత్రమే కొలమానంగా తీసుకోండి. మంచి జరిగితే మీ బిడ్డకు మీరే సైన్యంగా నిలబడండి అని అన్నారు.

# రాష్ట్రం భగభగ... అన్ని ప్రాంతాల్లో అధిక ఉష్ణోగ్రతలు



**అమరావతి, నేటి పత్రిక ప్రజావార్త :**

రాష్ట్రంలో ఎండలు తీవ్ర ప్రతాపం చూపుతున్నాయి. ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా ఎండలు భగభగమండగా కోస్తా జిల్లాల్లో వాటి ప్రభావం ఇంకా ఎక్కువ కనిపించింది. అనేక ప్రాంతాల్లో 42 నుంచి 44 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఉ.11 గంటలకే చాలా ప్రాంతాల్లో 40-41 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవడంతో ప్రజలు బయటకురావడానికే బెంబేలెత్తిపోయారు. కృష్ణా, ఎన్టీఆర్, ఏలూరు, తూర్పు గోదావరి, గుంటూరు, పల్నాడు, కాకినాడ, ప్రకాశం జిల్లాల్లో ఎండ తీవ్రత ఎక్కువగా కనిపించింది. ఈ జిల్లాల్లో దాదాపు అన్నిచోట్లా 40-44 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు నమో దయ్యాయి. అనకాపల్లి, విశాఖ జిల్లాలు మినహా మిగిలిన అన్ని జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు పైనే నమోదయ్యాయి. ఎన్టీఆర్ జిల్లా చిల్లకల్లులో అత్యధికంగా 44.8 డిగ్రీలు నమోదైంది. ఏలూరు జిల్లా పంగిడిగూడెంలో 44.7, కామవరపుకోటలో 44.5, ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడులో 44.4, ఏలూరు జిల్లా రాజుపోతేపల్లిలో 44.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

**మోకా తుపాను ప్రభావమే**

మోకా తుపాను ప్రభావంవల్లే రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు పెరిగినట్లు వాతావరణ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. బంగాళాఖాతం నుంచి ఏపీకి వీచే గాలులను తుపాను లాగేసుకున్నట్లు అంచనా వేస్తున్నారు. దీంతో మన ప్రాంతంలో గాలిలో తేమ శాతం తగ్గిపోయింది. కేవలం తేమలేని పొడిగాలులు వీస్తుండడంతో తీవ్రమైన ఉక్కపోత, ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటోంది. రాజస్థాన్, మహారాష్ట్ర వైపు నుంచి వచ్చే గాలుల్లో తేమ శాతం లేకపోవడంతో ఉక్కపోత, ఎండ తీవ్రత ఇంకా పెరిగింది. తుపాను ప్రభావం తగ్గేవరకు అంటే నాలుగైదు రోజుల వరకు ఇదే పరిస్థితి ఉంటుందని.. ఎండల తీవ్రత కొనసాగుతుందని వాతావరణ శాఖాధికారులు తెలిపారు.

## శుద్ధ తిరుమల-సుందర తిరుమల" కార్యక్రమంలో ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగిద్దాం : కలెక్టర్



**తిరుపతి, నేటి పత్రిక ప్రజావార్త :**

రేపు మే13న తిరుమల మార్గాల్లో జిల్లా యంత్రాంగం తరపున అధికారులు స్వచ్ఛందంగా పాల్గొని "శుద్ధ తిరుమల-సుందర తిరుమల"గా తిరుమల మార్గాన్ని మార్చడానికి ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగిద్దామని జిల్లా అధికారులతో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ కే వెంకట రమణ రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ తిరుమల రెండు ఘాట్ రోడ్లు, రెండు నడకదారుల్లో మే 13న శనివారం టిటిడి ఉద్యోగులతో కలిసి జిల్లా యంత్రాంగం తదితరులతో సామూహికంగా "శుద్ధ తిరుమల - సుందర తిరుమల" కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొని మన తిరుమల మార్గాన్ని స్వచ్ఛతగా ఉండేలా మన వంతు స్వచ్ఛందంగా కృషి చేయాలని అధికారులకు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా జిల్లా యంత్రాంగం కు చెందిన వివిధ శాఖల అధికారులు అలిపిరి మార్గంలో సుమారు రెండు నుండి మూడు కిలో మీటర్ల మేర ప్లాస్టిక్ వ్యర్థాలను ఏరివేసే కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమంతో తిరుమలను పర్యావరణహితంగా మార్చడంపై భక్తులకు సామాజిక స్పృహ అవగాహన వస్తుందని, తిరుమలకు ప్లాస్టిక్ బాటిళ్లు, నాన్ డిగ్రేడబుల్ ప్లాస్టిక్‌ను తీసుకురావడాన్ని పూర్తిగా నివారించుటలో భాగంగా కూడా ఈ కార్యక్రమం ఒక మార్పు తీసుకువస్తుందని ఆశిస్తున్నానని తెలిపారు. తిరుమలను ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దే లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో జిల్లా యంత్రాంగం ఉద్యోగులు అంకితభావంతో పాల్గొని ఇతరులకు ఆదర్శంగా నిలవాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస రావు, డి ఎఫ్ ఓ సతీష్ రెడ్డి తదితర వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## విజయవంతంగా మూడో రోజు అష్టోత్తర శత (108) కుండాత్మక చండీ, రుద్ర, రాజశ్యామల, సుదర్శన సహిత శ్రీలక్ష్మీ మహాయజ్ఞం

**విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త :**

రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, రాష్ట్రంలో అభివృద్ధి వేగవంతంగా జరగాలని, లోక కళ్యాణం హితార్థం సంకల్పించి ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి మహాయజ్ఞానికి శ్రీకారం చుట్టారని ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర దేవదాయ, ధర్మదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. రాష్ట్ర చరిత్రలో ఇటువంటి అష్టోత్తర శత (108) కుండాత్మక చండీ, రుద్ర, రాజశ్యామల, సుదర్శన సహిత శ్రీలక్ష్మీ మహాయజ్ఞం ఎప్పుడూ జరగలేదని, రాష్ట్రం కోసం ఇలాంటి మంచి కార్యక్రమం చేయడం తమకు ఆనందంగా ఉందన్నారు. 4 వేదాలను 17 తేదీన జరబోయే పూర్ణహుతి కార్యక్రమానికి ముందుగానే పూర్తిగా పఠించడం జరుగుతుంది, ఇదీ చాలా విశేషం అని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలోని యజ్ఞ వాటిక ప్రాంగణం వద్ద ఏర్పాటు చేసిన మీడియా పాయింట్‌లో పాత్రికేయులతో మంత్రి మాట్లాడుతూ శ్రీలక్ష్మీ మహాయజ్ఞం ప్రజలందరి సహకారంతో విజయవంతంగా మూడో రోజుకు చేరిందన్నారు. వేద మంత్రోచ్ఛరణతో, శాస్త్రోక్తంగా ఆగమ నియమానుసారం రుత్వికులు చాలా సమర్థవంతంగా యాగం నిర్వహిస్తున్నారన్నారు. ఇప్పటివరకు 4 యాగశాలల్లో 600కు పైగా వేద పండితులు నాలుగు వేదాలను పఠించడం విశేషమన్నారు. రేపు సాయంత్రం శ్రీశైల శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామివార్ల దివ్య కళ్యాణోత్సవం జరుగనుందన్నారు.



ప్రతిరోజూ అమ్మవారికి కుంకుమార్చన చేసిన పసుపు, కుంకుమ, గాజులను ఈ యాగాన్ని సందర్శించడానికి వచ్చే మహిళా భక్తులకి యజ్ఞ ప్రసాదంగా ఉచితంగా అందజేస్తున్నామన్నారు. యజ్ఞాన్ని తిలకించేందుకు భక్తులకు ఎటువంటి పాసులు అవసరం లేదని..భక్తులకు యాగశాలలో అన్ని రకాల ఏర్పాట్లు చేశామన్నారు. భక్తులు యాగశాలను దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించి తరించాలని డిప్యూటీ సీఎం, రాష్ట్ర దేవదాయ, ధర్మాదాయ శాఖ మాత్యులు కొట్టు సత్యనారాయణ సూచించారు.

క్రతువులో భాగంగా సప్త నదీ జలాలతో, మూడు సముద్ర జలాలతో, మానససరోవరం నుండి ప్రత్యేకంగా తెప్పించిన జలంతో శ్రీ లక్ష్మీ అమ్మ వారికి విశేష అభిషేకాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ యాగం నిర్వహించడం వల్ల భక్తులకు సకల బాధలు తొలగిపోతాయని ఆకాంక్షించారు. సుదర్శన హెూమం ద్వారా ప్రజలంతా ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉంటారన్నారు. ఎవరూ ఊహించని విధంగా పురాణ, ఇతిహాసాలలో మునులతో అలనాటి మహారాజులు నిర్వహించే మహా యజ్ఞ కార్యక్రమాన్ని దేవదాయ, ధర్మదాయ శాఖ నిర్వహించడం గొప్ప విషయం అని మంత్రి తెలిపారు. యజ్ఞయాగాదులను స్వయంగా తిలకించడంతో భక్తులు భక్తి పారవశ్యంలో మునిగారన్నారు. ఇటువంటి మహాభాగ్యాన్ని చూసే అదృష్టాన్ని కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నారన్నారు. ఈ మహా యజ్ఞంలో దేవదాయశాఖ అధికారులు, రెవెన్యూ, పోలీస్, నగరపాలక సంస్థ, విద్యుత్, ఫైర్ ఇలా అన్ని శాఖల నుంచి సహకారం అందడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన రుత్వికులతో వారి ఆచారం మేరకు కొన్ని కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. 550 మందికి పైగా రుత్వికులు, వారికి సహాయంగా 300 మంది యజ్ఞంలో పాల్గొన్నారన్నారు. యాగశాలకు అనుసంధానం చేస్తూ 32 మంది సన్నాయి, డోలు వాయిద్య కళాకారులు వారి సహకారం అందిస్తున్నారన్నారు. సాయంత్రం నిర్వహించే కార్యక్రమంలో కొద్ది మార్పులు చేశామన్నారు. సాయంత్రం 5 గంటల నుండి 6:30 గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు, 6:30 నుండి 7:30 వరకు ప్రవచనాలు, 7:30 నుండి స్వామి అమ్మవార్ల కళ్యాణ మహెూత్సవం నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో దేవదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్ ఆర్. సత్యనారాయణ, వేదాంత రాజగోపాల చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ప్రయాణికులకు గుడ్‌న్యూస్




**అమరావతి, నేటి పత్రిక ప్రజావార్త :**

ఏపీలో ఆర్టీసీ ప్రయాణికులకు ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. ప్రయాణికులకు మరింత మెరుగైన రవాణా సేవలందించేందుకు ఆర్టీసీ కొత్త బస్సుల కొనుగోలు ప్రక్రియ చేపట్టింది. కొత్తగా 1,489 బస్సులు కొనుగోలు చేయాలని నిర్ణయించింది. దూర ప్రాంతాలు, అంతర్రాష్ట సర్వీసుల కోసం ఈ బస్సులను కొనుగోలు చేయనుంది.

డీలర్ల వద్ద నుంచి కాకుండా నేరుగా బస్సుల తయారీ కంపెనీల నుంచే వాటిని కొనుగోలు చేయాలని నిర్ణయించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఒక్కో బస్ ఖరీదు దాదాపు రూ.45లక్షల చొప్పున మొత్తం రూ.670కోట్ల అంచనా వ్యయంతో ఈ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. కాగా టెండర్ల ప్రక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహించేందుకు జ్యుడీషియల్ ప్రివ్యూకు ఆర్టీసీ నివేదించింది. టెండర్ డాక్యుమెంట్లను జ్యుడీషియల్ ప్రివ్యూ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. టెండరు నిబంధనలు, ఇతర అంశాలపై సలహాలు, సూచనలు, అభ్యంతరాలను ఈమెయిల్ ద్వారా తెలిపేందుకు ఈ నెల 19 సాయంత్రం 5గంటల వరకు అవకాశం ఇచ్చారు.

# జగనన్నకు చెబుదాం-1902 టోల్‌ఫ్రీ నెంబర్

-సీఎం క్యాంప్ కార్యాలయం నుంచి లాంఛనంగా ప్రారంభించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్



**అమరావతి, నేటి పత్రిక ప్రజావార్త :**

జగనన్నకు చెబుతాం-(1902 టోల్‌ఫ్రీ నెంబరు) కార్యక్రమాన్ని క్యాంపు కార్యాలయం నుంచి లాంఛనంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారు. గ్రామ, వార్డు సచివాలయాలనుంచి, జిల్లాకేంద్రాల వర్చువల్‌గా అధికారులు, ప్రభుత్వ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం వైయస్.జగన్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం కార్యక్రమం మిగతా కార్యక్రమాలకంటే భిన్నమైనది. ప్రతి సమస్యకూ పరిష్కారం చూపాలన్న తపనతో 4 సంవత్సరాలుగా ప్రభుత్వం సాగించిన పరిపాలన తీరే దీనికి నిదర్శనం. ఏ వ్యవస్థలోనైనా అర్హత ఉన్నవాళ్లు ఎంతమంది ఉంటే.. అంతమందికి ఇవ్వడం, తన పార్టీ, వేరే పార్టీ అని తేడా లేకుండా ఇవ్వడం, వివక్ష లేకుండా ఇవ్వడం, లంచాలు లేకుండా ఇవ్వడం, సంతృప్తి స్థాయిలో ఇవ్వడం వంటివి వ్యవస్థలో మార్పులుతీసుకొచ్చే పరిస్థితులకు దోహదపడతాయన్నారు.

రైతు భరోసాకేంద్రాలు, విలేజ్ క్లినిక్స్, ఫ్యామిలీ డాక్టర్ విధానం, ఆస్పత్రుల్లలో వైద్యసేవలు, పిల్లలు చదువుతున్న స్కూళ్లు, రెవెన్యూ డివిజన్లలో మనకు రోజూ కనిపించే సమస్యలు కానివ్వండి, ఏది తీసుకున్నా పరిపాలనలో ప్రజలను భాగస్వామ్యులను చేస్తూ.. ప్రజలకు మరింత చేరువయ్యేలా పరిపాలనను తీసుకువచ్చేలా ఈ నాలుగేళ్లలో అడుగులు పడ్డాయన్నారు.

ఎక్కడైనా ఏ సమస్యకైనా ప్రయత్నం చేసినా పని జరగని పరిస్థితులు ఉన్నప్పుడు ఆ సమస్యలకు ఒక నాణ్యమైన పరిష్కారం చూపించేటప్పుడు.... అర్జీదారునికి సంతోషాన్ని కలిగించేలా, ఆ మనిషి ముఖంలో చిరునవ్వులు చిందించాలన్న తపన, తాపత్రయంతో ఈ కార్యక్రమాన్ని తీర్చిదిద్దాం. నాణ్యతతో సమస్యల పరిష్కారానికి వేదిక ఇది అని అన్నారు.

అర్హత ఉన్న ప్రభుత్వ సేవలు అందకపోయినా, పథకాలు అందకపోయినా, వైయస్సార్ పెన్షన్ కానుక, రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ సేవలు, సామాజిక వర్గాలకు అందాల్సిన పథకాలు కానీ, భూమి రికార్డులు ఇలా ఎలాంటి సేవ అయినా.. మన ప్రయత్నం చేసినప్పటికీ కూడా మనకు ఫలితాలు రాని పక్షంలో నేరుగా మీ జగన్‌కు, మీ అన్నకే, మీ తమ్ముడికే, మీ ఇంట్లో మీ బిడ్డకే నేరుగా ఫోన్ కొట్టండి. 1902కు ఫోన్ కొడితే నేరుగా నా కార్యాలయానికే (సీఎంఓకే) ఫోన్ వస్తుంది. పరిష్కారం ఈ స్థాయిలో చూపించే గొప్ప ఆలోచనకు అడుగులు వేస్తున్నామన్నారు. మీరు ప్రయత్నంచేసినా పరిష్కారం కాని సమస్యలు నేరుగా నా దృష్టికే వస్తాయి. ఫోన్ చేశాక మీకు యునిక్ ఐడీ నంబరు వస్తుంది. యువర్ సర్వీస్ రిఫరెన్స్ ఐడీ నంబర్ వస్తుంది. వైయస్సార్ ఐడీ నెంబరు అని పేరుపెట్టాం. మీ ఫిర్యాదుకు అంత గౌరవం ఇస్తూ వైయస్సార్ పేరు పెట్టాం. మీ సమస్యను నా సమస్యగా భావించి.. దాన్ని ట్రాక్ చేస్తాం. నేరుగా సీఎంఓనే దీన్ని ట్రాక్ చేస్తుంది. ప్రతి అడుగులోనూ మీకు కూడా ఎస్ఎంఎస్‌ద్వారా, ఐవీఆర్ఎస్‌ద్వారా మీ ఫిర్యాదు పరిష్కారంపై ఎప్పటికప్పుడు మెసేజ్‌లు, సందేశాలు వస్తాయి. లేదా నేరుగా మీ సమస్య పరిష్కారం ఏ స్థాయిలో ఉందో నేరుగా మీరు కూడా వెబ్‌సైట్లో చూడవచ్చు అని అన్నారు.

ముఖ్యమంత్రి పదవిలో ఉన్న నా స్థానం నుంచి మొదలుపెడితే... సచివాలయంలో ఉన్న చిన్న అధికారి సహా వాలంటీర్ వరకు మేమంతా ప్రజలకు సేవకులమే అని అన్నారు. అనంతరం సీఎం కంప్యూటర్‌లో బటన్‌నొక్కి.. జగనన్నకు చెబుదాం వెబ్‌సైట్‌ను లాంఛనంగా ప్రారంభించారు.

## దళిత సాహిత్య అకాడమీ రాష్ట్ర అధ్యక్షునిగా డాక్టర్ మట్ట ప్రభాత్ కుమార్



**విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త :**

దళిత సాహిత్య అకాడమీ ఆంధ్రప్రదేశ్ (ఉమ్మడి) అధ్యక్షునిగా డాక్టర్ మట్ట ప్రభాత్ కుమార్ నియమితుల య్యారు. ఆ మేరకు అకాడమీ జాతీయ అధ్యక్షుడు సువాస్కార్ నియామక ఉత్తర్వులు పంపించారు. భారతీయ దళిత సాహిత్య అకాడమీ భారత దివంగత ఉప ప్రధాని బాబు జగజీవన్ రామ్ వ్యవస్థాపించారు. అంతర్జాతీయ జాతీయస్థాయిలో దళిత ఆదివాసి అణగారిన వర్గాల బహుజనుల హక్కుల కోసం పోరాడుతుంది. ప్రత్యేక డిసెంబర్లో భారతదేశంలో పాటు దాదాపు 30 దేశాలకు చెందిన సాహిత్య వేత్తాలు ఉద్యమకారులు, ప్రభుత్వ నేతలకు బాబాసాహెబ్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, బుద్ధ ప్రతిష్టాత్మక అవార్డులు అందజేస్తుంది. ఈ సంస్థకు రాష్ట్ర అధ్యక్షునిగా మట్ట ప్రభాత్ కుమార్ నియమితులయ్యారు. సామాజిక ఉద్యమకారుడైన క్రైస్తవ సాహిత్య, నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా అకాడమీల అధ్యక్షునిగా ఆయన వ్యవహరిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి సంవత్సరం వివిధ రంగాల్లో ప్రతిభావంతులైన వందమందికి పైగా విశిష్ట వ్యక్తులను అవార్డులతో సత్కరిస్తున్నారు.

## మద్యపాన నిషేదమే సమాజానికి గొప్ప సంక్షేమ పథకం



**నెల్లూరు, నేటి పత్రిక ప్రజావార్త :**

నెల్లూరులో 3వ రోజు కొనసాగుతున్న ఈ దీక్ష ఎండనక, వాననకా, ఈ రెండు మంచినీళ్ళు కూడా ముట్టకుండా గాంధీ సోషల్ వెల్ఫేర్ ట్రస్టు వ్యవస్థాపక నిర్వాహకులు ఆర్ఆర్ నాగరాజన్ కఠిన దీక్ష చేశారు. ఈ సందర్భంగా గాంధీనాగరాజన్ మాట్లాడుతూ ప్రజల స్పందన వివిధిధాలుగా వున్నది. ఇది చాలా గొప్ప ప్రయత్నం అని ఒక ఆడపడుచు చెప్పటం, మరో వ్యక్తి, మీరు మీ ప్రయత్నం సరేకాని మీ ఆరోగ్య పరిస్థితి చూడండి అంటూ మరికొందరు ఈ సమాజాన్ని మార్చగలరా అంటూ వివిధ వ్యాఖ్యానాలు వినిపించారు. మరి నా సమాధానం సంకల్పంతో స్వచ్ఛతగా సమాజసేవే నా ఊపిరిగా భావించి ప్రజాస్వామ్యం స్పృహకోల్పోయిన స్థితి నుండి రక్షించుకోవాలి. అది ప్రజల కర్తవ్యం ఎవరు ఏది చేయలేదని మనం బాధపడుతున్నామో అది మనమెందుకు చేయకూడదు. అనే ఉద్దేశ్యంతో నా కర్తవ్యంగా నేను చేస్తున్న ఈ ప్రయత్నం మానవులు ప్రతి ఒకరిలోనూ ఉన్నతమైన శక్తి దాగి వుంటుంది. దాన్ని వెలికి తీస్తే దాని సాధ్యతను గ్రహించగలం గాంధీ మాటలో చెప్పాలంటే గెలవక పోవటం కాదు ఓటమి అంటే ప్రయత్నించకపోవటమేనేని వివరించానన్నారు. అంబేద్కర్ మాటలలో బోధించు, సమీకరించు, పోరాడు అని అన్నారు. మరి వాళ్ళ మాటలు మాత్రం కాదు. వాటిని ఆచరించిన విధం కూడా గొప్పది. మరి మనం మన సమాజ శ్రేయస్సు కొరకు చేసే ప్రయత్నం అంతో ఇంతో వుండాలిగా, మద్యాన్ని నమ్ముకుని బ్రతికే నాయకుల్ని సాయంత్రమే ఇంటికి పంపే మార్పులను తీసుకురావాలి. అదే ప్రజాస్వామ్యానికి వున్న గణత గ్రహించండి. సోషల్ మీడియా మన చేతిలో వున్నది ఉద్యమించండి... ఉద్వేగపరచండి, ఉపన్యాసాలను షేర్ చేయండి. పత్రికా ధరాన్మి కాపాడే వాళ్ళ ఆలోచనలు ఆదేశాలు ప్రజలకు అంకితం చేసే వాళ్ళని, ఆ పత్రికలను కొనుగోలు చేయండి. ప్రజాస్వామ్యాన్ని రక్షించండి. మద్యపానం నిషేదం ఎంతటి అవసరమో గుర్తించండి. భావి తరాల జీవితాలకు అది బలమైన పునాదులవ్వాలి. మారుగా సమోదులౌవ్వకూడదన్నారు. ట్రస్టు మహిళా అధ్యక్షరాలు ఆర్.ఎన్.శివరింజని, రాష్ట్ర అధ్యక్షురాలు బంగారు భారతి మరియు కొందరు సంఘీభావం తెలిపారు. దీక్షలో భాగంగా చిన్నారులు సహకరించారు.

## ప్రతి మండలంలో 'జేవికే క్వాలిటీ వాల్' ఏర్పాటు చేయాలి



**విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త :**

జగనన్న విద్యాకానుక కిట్లను మండల స్టాకు పాయింట్ నుండి పాఠశాలలకు స్కూల్ కిట్లు అందించేందుకు ముందస్తుగానే రూట్ మ్యాప్ సిద్ధం చేసుకోవాలని, ఈ నెల 30 నుండి పాఠశాలలకు సరఫరా ప్రారంభించాలని, ఈ లోపు నాణ్యతా ప్రమాణాలతో కూడిన పూర్తి కిట్ సిద్ధం చేయాలని పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ అన్నారు. శుక్రవారం జగనన్న విద్యాకానుక సరఫరా తీరుపై పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్షా అధికారులతో సమీక్షించారు. ప్రతి వస్తువు నాణ్యత పరిశీలనతో పాటు పాఠశాలలు తెరిచేనాటికి క్షేత్రస్థాయిలో ప్రతి విద్యార్థికి పూర్తి కిట్ అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

గురువారం నాటికి (11.05.23) బ్యాగులు 1,47,238, నోటు పుస్తకాలు 26,55,075, బూట్లు 2,18,367, యూనిఫాం 9,21,796, బెల్టులు 4,01,762, డిక్షనరీలు 4,62,069 మండల స్టాకు పాయింట్లకు చేరాయని తెలిపారు. సెమిస్టర్ 1 కు సంబంధించి 3.54 కోట్లు పాఠ్యపుస్తకాలకు గానూ 1.94 కోట్ల పాఠ్య పుస్తకాలు జిల్లా కేంద్రాలకు అక్కడి నుండి 1.24 కోట్లు పాఠ్య పుస్తకాలు మండల స్టాకు పాయింట్లకు చేరాయని తెలిపారు. ఇంకా రవాణాలో (ట్రాన్సిట్) లో బ్యాగులు 4,94,752, నోటు పుస్తకాలు 17,57,697, బూట్లు 6,07,129, యూనిఫాం 5,44,956, బెల్టులు 2,95,951 ఉన్నాయని తెలిపారు. మండల స్టాకు పాయింట్ దగ్గర సరఫరాదారుల నుండి వస్తువులను స్వీకరించడం, వస్తువుల లెక్కింపు, స్టాకు రిజిస్టరు నిర్వహించడం, నాణ్యత తనిఖీల దగ్గర జాగ్రత్త వహించాలని కోరారు. తద్వారా విద్యార్థులకు ఉత్తమమైన వస్తువులు అందించినవారమవుతామని పేర్కొన్నారు. ప్రతి మండల స్టాకు పాయింట్ వద్ద ఈ నెల 30 తేదీ నాటికి 'క్వాలిటీ వాల్' ఏర్పాటు చేయాలని అన్నారు. అలానే సరఫరాదారుల నుంచి వచ్చిన వస్తువుల్లో అందుకున్నవి, తిరస్కరించిన వాటి వివరాలను డెలివరీ చలానాల్లో మండల విద్యాశాఖాధికారి సంతకం చేసి, జగనన్న విద్యాకానుక యాప్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. పాడైన, బాగాలేని వస్తువులను వెంటనే భర్తీ చేయాలని తెలిపారు. మండల స్టాకు పాయింట్ నుండి పాఠశాలకు స్కూల్ కిట్ అందించేలా రూట్ మ్యాప్ రూపొందించుకోవాలన్నారు.

తమ తమ స్థాయిల్లో అందరూ సమన్వయంతో పని చేస్తే పని భారం తగ్గుతోందని, డెలివరీ స్థితిపై మండలస్థాయిలో నిరంతర పర్యవేక్షణ ఉండాలని సూచించారు. రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి అధికారులు తనిఖీలు వచ్చినప్పుడు సహకరించాలని అన్నారు. ఈ సమావేశంలో సమగ్ర శిక్షా రాష్ట్ర పథక సంచాలకులు బి.శ్రీనివాసరావు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా డా॥ కోనాడ అశోక్ సూర్య విశిష్ట పురస్కారాలు



**విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త :**

నగరంలో డా॥ కోనాడ అశోక్ సూర్య విశిష్ట పురస్కారాలు ఘనంగా జరిగాయి. శనివారం ఓ ప్రైవేట్ హొటల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి నగర ప్రముఖులు గోళ్ళ నారాయణరావు సభాధ్యక్షత వహించారు. డా॥ కోనాడ అశోక్ సూర్య కుమార్తె డాక్టర్ లావణ్య, కుమారులు రాజేష్, రాకేష్‌లు డా॥ కోనాడ అశోక్ సూర్య విశిష్ట పురస్కారాలు 8 కళారంగానికి, 8 వైద్యరంగానికి, సేవా రంగానికి చెందిన వారికి విశిష్ట పురస్కారాలు నిర్వహించి జ్ఞాపికలను అందజేసి సత్కరించారు. అలాగే గవర్నమెంట్ స్కూల్ ఎకెటిపి స్కూల్‌లో ఫస్ట్ ర్యాంక్ సాధించిన విద్యార్థికి ఆర్థిక పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఎపి బ్రాహ్మణ సంఘం ఛైర్మన్ కొప్పవరపు బలరాం కృష్ణమూర్తి, శాతవాహన కాలేజ్ జాయింట్ సెక్రటరీ ఎన్.రమా సత్యనారాయణ తదితర ప్రముఖులు హాజరయ్యారు. మేయర్ రాయన భాగ్యలక్ష్మి చేతుల మీదుగా డా॥ కోనాడ అశోక్ సూర్య వెబ్‌సైట్‌ను ఆవిష్కరించారు. డా॥ కోనాడ అశోక్ సూర్య సాంస్కృతికరంగానికి, వైద్యరంగానికి అందజేసిన సేవలు గుర్తు చేసుకుంటూ ఆయన స్ఫూర్తితో ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. ఆయనకు కళారంగంలో ఘంటసాల పాటలు ఆయన పాడే విధానంలో ప్రత్యేకతను కొనియాడారు. గానగంధర్వుడు, గానసామ్రాట్ వంటి ఎన్నో బిరుదులు ఆయన పొందారని, తానాలో కూడా కార్యక్రమాలు నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమానికి ఆయన అభిమానులు, వివిధ రంగాలలో సేవలు అందించిన వారు, కళారంగ, వైద్యరంగానికి చెందిన వారు తదితరులు హాజరయ్యారు. భవిష్యత్‌లో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు.

## సంబరంగా అభయ ఆంజనేయస్వామి వారి జయంతి వార్షికోత్సవం



**విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త :**

రామవరప్పాడు చిన్నవంతెన సెంటర్‌లో వేంచేసిన శ్రీ అభయ ఆంజనేయస్వామి వారి 27వ వార్షిక హనుమజ్జయంతి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం స్వామివారికి పంచామృతాభిషేకం, సహస్ర తమలపాకులతో విశేషంగా అర్చన నిర్వహించారు. అనంతరం పలు రకాల పుష్పాలతో దివ్య అలంకరణతోపాటు పుష్పాలతో ప్రత్యేక అర్చన చేశారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆంజనేయస్వామి సన్నిధిలో హనుమత్ హోమం ఘనంగా నిర్వహించారు. స్వామివారి పూజా సేవా కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆశీర్వాదం తీసుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తులు స్వామి నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. ఆలయం విద్యుద్దీపాలతో, వివిధ పుష్పాలంకరణలతో సర్వాంగ సుందరంగా దర్శనమిచ్చింది. స్వామివారి అన్న ప్రసాద వితరణలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు మేకల నాగేశ్వరరావు, హరిబాబు, మోహనరావు ఆలయ అర్చకులు మావుడూరు రవీంద్రశర్మ బ్రదర్స్ పాల్గొన్నారు.

## టిడిఆర్ బాండ్లు ఇవ్వడానికి వెంటనే చర్యలు తీసుకోవాలి



**గుంటూరు, నేటి పత్రిక ప్రజావార్త :**

నగరంలో రోడ్ల విస్తరణ జరిగిన ప్రాంతాల్లో నిబంధనల మేరకు టిడిఆర్ బాండ్లు ఇవ్వడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రణాళిక అధికారులను నగర కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశించారు. శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో పట్టణ ప్రణాళిక అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో రోడ్ల విస్తరణ పనులు జరిగిన ప్రాంతాల్లో ప్రభుత్వ నిబంధనల మేరకు మంజూరు చేయాల్సిన టిడిఆర్ బాండ్లు ఇంకా కొన్ని ప్రాంతాల్లో ఇవ్వలేదని, వాటిని వెంటనే ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఏటి అగ్రహారం పనులు వేగంగా జరగాలని, విస్తరణ పనులు జరుగుతున్న ప్రాంతాల్లో ఇతర శాఖలతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు. మీడియా డివైజ్ డిస్ప్లే ఫీజులు వసూళ్లు తక్కువగా ఉండటం పై ఆగ్రహం వ్యక్తం చేసి, ఏసిపిల వారిగా ఈ నెలాఖరు నాటికి వసూళ్లు నూరు శాతం జరిగేలా కార్యాచరణ ప్రణాళిక సిద్దం చేసుకోవాలన్నారు. భవన నిర్మాణ వ్యర్థాలను నిర్మాణదారులు ఇష్టానుసారం రోడ్ల మీద వేస్తున్నారని, అటువంటి వారిని గుర్తించి వారి నుండి అపరాధ రుసుం వసూళ్లు చేసి, వ్యర్థాలను తొలగించాలని సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులను ఆదేశించారు. రీ సర్వే వేగవంతం చేయాలని, కోర్ట్ కేసుల్లో కౌంటర్లు, అఫిడవిట్లు పక్కాగా నమోదు చేయాలని, కంటెమ్ట్ కాకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, కోర్ట్ కేసుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. కేసుల వారిగా ప్రతి వారం సిటి ప్లానర్ సమీక్ష చేయాలని ఆదేశించారు. సమావేశంలో సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, డిప్యూటీ సిటి ప్లానర్లు మూర్తి, కోటయ్య, ఏ.సి.పి. అశోక్‌కుమార్, టి.పి.ఎస్.లు పాల్గొన్నారు.

## మార్కెట్లోకి హీరో కంపెనీ సరికొత్త అద్భుతమైన ద్విచక్ర వాహనం



**విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త :**

ద వెన్యూ కన్వెన్షన్ హాల్ ప్రక్కన ఆర్ఎం మోటార్స్ హీరో షోరూం నందు నూతనంగా హీరో సూపర్ స్ప్లెండర్, ఎక్స్‌టిఈసి, 125 సిసి ఇంజన్ కెపాసిటీ గల టూవీలర్ వాహనాన్ని జనరల్ మేనేజర్ మహేష్ నూతనంగా లాంచ్ చేశారు. ఈ సందర్భంగా షోరూం సేల్స్ మేనేజర్ నీతున్ మీడియాతో మాట్లాడుతూ ఈరోజే హీరో కంపెనీ వారు దేశం మొత్తం మీద అన్ని షోరూమ్‌లో సూపర్ స్ప్లెండర్ ఎక్స్‌టిఈసి, 125 సిసి కెపాసిటీ గల ఇంజిన్ సరికొత్త మోడల్స్‌తో ఈ ద్విచక్ర వాహనాన్ని లాంచ్ చేయడం జరిగిందని తెలిపారు. ద్విచక్ర వాహన ప్రియులకు వినియోగదారులకు, హీరో కంపెనీ వినియోగదారులకు అభిరుచికి తగ్గట్టుగా ప్రస్తుతానికి ఈ సరికొత్త వాహనాన్ని, అన్నిరంగులలో అందుబాటులో ఉంచామని తెలిపారు. ఆన్లైన్ బుకింగ్ సౌకర్యం ఉందని తెలిపారు. ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ద్విచక్ర వాహన వినియోగదారులను, హీరో అభిమానులను కోరారు. ఇంకా వినియోగదారులకు ఈ వాహనంపై ఎటువంటి సందేహాలు ఉన్న నేరుగా షోరూం వచ్చి తెలుసుకోవలసిందిగా తెలిపారు.

## బంగారు కొండ కింద స్వీయ పర్యవేక్షణలో పిల్లల ఆరోగ్య స్థితిని మెరుగుపరిచే దిశలో అడుగులు

– కలెక్టరు మాధవీలత, జేసీ తేజ్ భరత్




**రాజమహేంద్రవరం, నేటి పత్రిక ప్రజావార్త :**

జిల్లాలో పౌష్టికాహారం లోపం, రక్తహీనత లోపం ఉన్న పిల్లల పట్ల ప్రత్యేక బాధ్యత చేపట్టే దిశలో "బంగారుకొండ" అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రయోగాత్మకంగా రూపొందిస్తున్నామని జిల్లాలో కలెక్టర్ డా.కే. మాధవీలత పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ సమావేశమందిరంలో జాయింట్ కలెక్టరు ఆధ్వర్యంలో సమన్వయం శాఖల అధికారులతో బంగారు కొండ కార్యక్రమ అమలు పర్యవేక్షణ విధివిధానాల పై జిల్లా కలెక్టరు అధ్యక్షతన సమీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టరు డా. కే.మాధవీలత మాట్లాడుతూ జిల్లాలో పౌష్టికాహార లోపం, రక్తహీనత, వయస్సు తగ్గ–ఎత్తుకు తగ్గ బరువు తదితర అంశాల ప్రాతిపధికన ఆయా కేటగిరిల్లోని పిల్లలను గుర్తించి సంపూర్ణ ఆరోగ్య వంతులుగా తీర్చిదిద్దే క్రమంలో "బంగారుకొండ" అనే కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతోందన్నారు. ఈ ప్రక్రియలో భాగంగా కార్యక్రమం అమలు తీరుపై కూలకుషంగా చర్చించి అభిప్రాయాలను పరిగణనలోనికి తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇందుకు గాను ఆయా కేటగిల్లోని పిల్లలను గుర్తించి దత్తత తీసుకోవాడం ద్వారా వారిని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడం ప్రధాన లక్ష్యం అన్నారు. జిల్లాలో 85,667 మంది చిన్నారులుండగా వీరిలో పౌష్టికాహార లోపం బలహీనంగా ఉన్న కేటగిరిలో 1733 మంది పిల్లలను గుర్తించామన్నారు. జిల్లాలోని సచివాలయ వారీగా పిల్లలను గుర్తించి వారిని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దే విధానంలో అడుగులు వేస్తున్నామన్నారు. ప్రజలను, స్వచ్ఛంద సంస్థలను, పారిశ్రామిక వేత్తలను, అధికారులను, ప్రభుత్వ ఉద్యోగులను ఇందులో భాగస్వామ్యం చేసే ఆలోచన చేస్తున్నట్లు కలెక్టరు తెలిపారు.

జాయింట్ కలెక్టరు ఎన. తేజ్ భరత్ మాట్లాడుతూ జిల్లాలో ప్రయోగాత్మకంగా జిల్లా కలెక్టరు ఆధ్వర్యంలో చిన్నారుల్లో పౌష్టికాహార లోపాన్ని అధికమిచడం, రక్తహీనతను, పెరుగుదలకు సంబందించి విన్నూత్న ఆవిష్కరణ చేయడంతో మరింత ముందడుగు వేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా క్షేత్ర స్థాయిలోని సచివాలయాలు వారీగా అటువంటి పిల్లలను గుర్తించి స్వీయ పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు. ఈదిశలో ఒక పిల్లవాడి యొక్క పూర్తి సంరక్షణా భాద్యతలను చేపట్టడం పర్యవేక్షణ చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. మన ఇంటి పెరటిలోనే ఉన్న ఎన్నో పౌష్టిక విలువలు కూడిన ఆహారాన్ని అందించే విధంగా అవగాహన కల్పించాలన్నారు.

ఈ సమావేశంలో ఆర్డీవో ఏ. చైత్రవర్షిణి, ఐసీడీఎస్ పీడీ కె. విజయకుమారి, వైద్యఆరోగ్య శాఖాధికారి డా. ఎన్. వసుంధర, ఇతర జిల్లా అధికారులు, ఐసీడీఎస్, మెడికల్ తదితర క్షేత్ర స్థాయి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## నక్కా రాములు, కోటేశ్వరమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలకు చీరల పంపిణీ



**విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త :**

మాతృ దినోత్సవ సందర్భంగా నక్కా కోటేశ్వరమ్మ, పొట్రు సుబ్బలక్ష్మి పేర్ల మీద నక్కా రాములు, కోటేశ్వరమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం జరిగింది. విజయవాడ గాంధీనగర్‌లోని కందుకూరి కళ్యాణ మండపంలో ఆదివారం వ్యవస్థాపక ట్రస్టీలు నక్కా వీరభద్రరావు, రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి హాజరై మహిళలకు చీరల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రపంచంలో అమ్మ రుణం ఎప్పటికి, ఎవరూ తీర్చలేనిదన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలు చేయటం ద్వారా తల్లిదండ్రుల రుణం తీర్చుకునే అవకాశం లభిస్తుందన్నారు. నేడున్న పరిస్థితుల్లో తల్లి తండ్రిని పట్టించుకోని నేపథ్యంలో నక్కా వీరభద్రరావు, రాజ్యలక్ష్మి దంపతులు ఇద్దరూ ఒకే మాటతో గత కొన్ని సంవత్సరాలు ట్రస్ట్ ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇరువురు తమ అత్తమామలను గౌరవించుకుంటూనే సేవా కార్యక్రమాలను నిర్వహించడం అది కొన్ని సంవత్సరాలుగా ప్రజల ఆదరాభిమానాలు పొందటం గర్వకారణం అన్నారు. మరో అతిథి ఉమెన్ ప్రొటెక్షన్ ఎస్పీ కేజీవి సరిత మాట్లాడుతూ తల్లి రూపంలో శక్తి నిక్షిప్తమై ఉంటుందన్నారు. పెదవే పలికిన మాటల్లో తీయని మాటే అమ్మ మాధుర్యాన్ని తెలిపే పాటని గుర్తు చేశారు. ప్రతిరోజు కనిపించే దైవం తల్లి రుణం తీర్చుకుంటానికి ప్రపంచవ్యాప్తంగా మాతృ దినోత్సవ అవకాశం మనకు కల్పించారని అన్నారు. పేగు తెంచుకొని పుడితేనే తల్లి కాదని తల్లి తండ్రి లేని పిల్లలను అక్కున చేర్చుకుంటే తల్లి అయ్యే అవకాశం ఉందని అలాంటి మహాభాగ్యాన్ని పొందాలన్నారు. డాక్టర్ ఎం.సుధ మాట్లాడుతూ తల్లిదండ్రుల పేరుతో ట్రస్ట్‌ని ఏర్పాటు చేసి నిర్విరామ సేవా కార్యక్రమాలు చేయటం స్ఫూర్తిదాయకమన్నారు. అనంతరం అతిథులను నిర్వాహకులు దుశ్శాలువాతో సత్కరించి జ్ఞాపికలు అందించారు. అనంతరం మహిళలకు చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు, సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## సేవలలో తరిస్తూన్న నర్సులే అసలైన మాతృమూర్తులు : ఎన్జీవో నేత ఎ.విద్యాసాగర్



**విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త :**

వైద్యరంగంలో నిస్వార్థమైన సేవలలో తరిస్తున్న నర్సులే ప్రతి ఒక్కరికి అసలైన మాతృమూర్తులని వారి సేవలు రోగుల హృదయాలలో ఎన్నటికీ చిరస్మరణీయులుగా నిలిస్తారని ఏపిఎన్జివో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎ. విద్యాసాగర్ అన్నారు. అంతర్జాతీయ నర్సింగ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక గాంధీనగర్ లోని ఏపిఎన్జివో హోమ్ నందు నర్సులకు ఎన్జివో అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నర్సులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎ.విద్యాసాగర్ మాట్లాడుతూ వైద్యరంగంలో రోగులకు సేవలందించడంలో తరిస్తున్న నర్సులే అసలైన మాతృమూర్తులని నర్సుల సేవలు మరువలేనివని ప్రతి ఒక్కరి హృదయంలో చిరస్మరనీయంగా గుర్తు ఉండిపోతారని అన్నారు. ప్రతి ఒక్కరూ జన్మించిన వెంటనే మొట్టమొదటిసారిగా నర్సునే చూస్తారని ఆ తరువాతే తల్లిని లోకాన్ని చూడగలుగుతారని అన్నారు. ఇంతటి మహ భాగ్యం మరి ఎ జీవికి రాదన్నారు. కోవిద్ వంటి అంటు రోగాల సమయంలో నర్సులు వారి ప్రాణాలతో పాటు కుటుంబ సభ్యుల ప్రాణాలను సైతం పణంగా పెట్టి వైద్య సేవలు అందించడం ద్వారా ఉదర స్వభావాన్ని చాటుకుంటున్నారన్నారు. లండన్‌లోని మహిళ ఆసుపత్రిలో సూపరిండెంట్గా పనిచేస్తూ ఫ్లోరెన్స్ నైటింగేల్ యుద్ధ సమయంలో గాయపడిన సైనికులకు సేవలు అందించి నర్సింగ్ వృత్తికే వన్నె తెచ్చారన్నారు. ఆమె సేవలను గుర్తించిన ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆఫ్ నర్సెస్ సంస్థ నైటింగేల్ పుట్టిన రోజైన మే 12న అంతర్జాతీయ నర్సుల దినోత్సవంగా ప్రకటించిందన్నారు. ఆమెను స్ఫూర్తి తీసుకుని ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తూ అలుపెరగని సేవలు అందిస్తున్న నర్సులను గౌరవించుకోవాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందన్నారు. వృత్తి పరంగా నర్సులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టి తీసుకువచ్చి పరిశీలించేందు ఏపిఎన్జివో. అసోసియేషన్ ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటుందన్నారు. వృత్తితో పాటు జీవితంలో ఎదురయ్యే ఇబ్బందులను తపులోనే దాచుకుని చిరునవ్వులతో రోగులకు సేవలందిస్తున్న నర్సులను సత్కరించుకోవడం భాధ్యతగా గుర్తించాలన్నారు. అనంతరం దంతవైద్యశాలకు చెందిన కె. శివలీల, వి.రాణి, పాత ప్రభుత్వ ఆసుపత్రికి చెందిన కె.ఇందిరాదేవి, బి విజయశ్రీ, సిహెచ్ కళ్యాణి, టీ తబిత, యం ఝన్సీరాణి, నూతన జనరల్ ఆసుపత్రికి చెందిన ఎస్.కె. షమావల్లాబేగం, డి.కనకదుర్గలను ఘనంగా సన్మాణించారు. కార్యక్రమంలో ఏపిఎన్జివో అసోసియేషన్ కోశాధికారి బి సతీష్ కుమార్, సహాధ్యాక్షులు బి వి రమణ, ఉపాధ్యాక్షులు యం రాజబాబు నగరశాఖ కార్యవర్గ సభ్యులు సిహెచ్ శ్రీరామ్, కె. సంపత్ కుమార్, వి.వి.ప్రసాద్, నాజీర్ ఉద్దీన్ కాశీంసాహేబ్, శివశంకర్, శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో స్వచ్ఛత కార్యక్రమాలు చేపట్టాలి



**మచిలీపట్నం, నేటి పత్రిక ప్రజావార్త :**

జిల్లాలో పర్యావరణ పరిరక్షణ కోసం స్వచ్ఛభారత్ వంటి పలు కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టేందుకు సంసిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ పి. రాజబాబు అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజితాసింగ్, డిఆర్ఓ ఎం.వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు, క్షేత్రాధికారులతో పర్యావరణ పరిరక్షణ, ధాన్యము, మొక్కజొన్న సేకరణ, స్పందన, జగనన్నకు చెబుదాం తదితర అంశాలపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పలు కార్యక్రమాలు చేపట్టాలని మార్గదర్శకాలు జారీ చేశాయన్నారు. ఇందులో భాగంగా సముద్రతీరాలు పరిశుభ్రంగా ఉంచాలని, గ్రామాలు పట్టణ ప్రాంతాల్లో స్వచ్ఛత కార్యక్రమాలు చేపట్టాలని, మొక్కలు నాటే కార్యక్రమంతో పాటు పలు పర్యావరణహిత కార్యక్రమాలు చేపట్టాల్సి ఉందన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఒక పోర్టల్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అందులో జిల్లాలో చేపట్టిన కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలు అప్లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు. జిల్లా పంచాయతీ అధికారి మున్సిపల్ కమిషనర్ తదితర అధికారులతో పాటు ప్రతి ఒక్క ప్రభుత్వ శాఖకు లక్ష్యం నిర్దేశించడం జరిగిందన్నారు. ముఖ్యంగా గ్రామాలు మండలాలు, మునిసిపాలిటీలలో అన్ని రకాల స్వచ్ఛభారత్ కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలను విరివిగా భాగస్వాములు చేయాలన్నారు. గ్రామాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు మురికి కాలువలు, ఎక్కడపడితే అక్కడ పడేసినవి తొలగించాలన్నారు. ఇందులో ప్రజలను, వాలంటీర్లను, పాఠశాల విద్యార్థిని విద్యార్థులను భాగస్వాములు చేయాలన్నారు. పర్యావరణ పరిరక్షణపై ఓరియంటేషన్ కార్యక్రమాలను చేపట్టాలన్నారు. జిల్లాలో గురువారం 125 మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 38 కోట్ల రూపాయలను ధాన్యం సేకరణ కోసం రైతులకు చెల్లించడం జరిగిందని, ఇంకా దాదాపు 23 కోట్ల రూపాయలు రైతులు చెల్లించాల్సి ఉందన్నారు. జిల్లాలో పరిష్కారం పొందిన అర్జీలు మరలా వస్తున్నాయని వాటిపై సంబంధిత శాఖధిపతులు ప్రత్యేక శ్రద్ధ వహించి పరిష్కరించాలన్నారు. ఎవరైనా సరే తప్పుడు సమాధానం తెలియజేస్తూ అర్జీదారులకు ఎండార్స్మెంట్ ఇస్తే అటువంటి వారిని ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. శాఖాధిపతులు వారి కిందిస్థాయి అధికారులు, సిబ్బందికి సరైన మార్గదర్శకాలు జారీ చేయాలన్నారు. ఇందుకోసం అన్ని ప్రభుత్వ శాఖలు స్టాండర్డ్ ఆపరేషనల్ ప్రొసీజర్ (ఎస్ఓపి) సిద్ధం చేయాలన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు తదితర క్షేత్రస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## కర్ణాటకలో చెయ్యెత్తి జై కొట్టిన కాంగ్రెస్ ఆంధ్రరత్నభవన్‌లో అంబరాన్నంటిన సంబరాలు



**విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త :**

అఖిలభారత జాతీయ కాంగ్రెస్ కర్ణాటకలో అత్యధిక మెజారిటీతో గెలుపొందడంతో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు విజయత్సవ సంబరాలు జరుపుకుంటున్నారు. పలు సంస్థల సర్వేలు విశ్లేషకుల విశ్లేషణలను నిజం చేస్తూ పార్టీ కర్ణాటకలో విజయ దుందుభి మ్రోగించింది. విజయవాడ ఆంధ్రరత్న భవన్ లో జరిగిన విలేకరుల సమావేశం లో ఏ.పి.సి.సి. అధ్యక్షులు గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ విజయం ప్రజల విజయమని వ్యాఖ్యానించారు. కర్ణాటకలోని తెలుగువారితో మంచి చైతన్యం వచ్చిందని ఇది రాబోతున్న సార్వత్రిక మరియు పార్లమెంట్ ఎన్నికలకు సెమిఫైనల్‌గా ఆయన వర్ణించారు. అధ్యక్షులు గిడుగు రుద్రరాజు మరియు కర్ణాటక రాష్ట్ర అధ్యక్షులు శివకుమార్‌తో కలిసి మంచి సమన్వయంతో పని చేశామని అక్కడి నాయకులూ కూడా చాలా విస్తృతంగా ప్రజలను చైతన్య పరిచారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటి తరపున రాష్ట్రము నుండి నాయకులు కార్యకర్తలతో కలిసి కర్ణాటకలో పార్టీని విజయంవైపు నడిపించామని అయన అన్నారు. కర్ణాటకలో పార్టీ విజయం చారిత్రాత్మకమైన విజయమని అన్నారు. తెలంగాణ ఆంధ్రప్రదేశ్‌లో రాబెయే ఎన్నికల్లో సమైక్యంగా కృషి చేసి పార్టీని అధికారంలోకి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తామన్నారు. దేశంలో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచి తీరుతుంది అని రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అవ్వటం ఖాయం అని అధ్యక్షులు రుద్రరాజు ఖరాఖండిగా చెప్పారు. విలేకరుల సమావేశం అనంతరం విజయవాడ కాంగ్రెస్ ఆఫీస్‌వద్ద అధ్యక్షులు రుద్రరాజు నాయకత్వంలో బాణాసంచా కాల్చి కాంగ్రెస్ శ్రేణులు వివిధ జిల్లాల నుండి వచ్చిన నాయకులతో హోరెత్తిన నినాదాల మధ్య మిఠాయిలు పంచి పార్టీ శ్రేణులను ఉత్సాహపరిచారు. విలేకరుల సమావేశంలో అధ్యక్షులతో పాటు కార్య నిర్వాహక అధ్యక్షులు సుంకర పద్మశ్రీ, విజయవాడ నగర అధ్యక్షులు నరహరశెట్టి నరసింహరావు, లామ్ తాంతియాకుమారి, కొలనుకొండ శివాజీ, వి.గురునాథం, పి.వై. కిరణ్, ఏ.ఐ.సి.సి.సభ్యులు కాజా మొహిద్దీన్, మేడా సురేష్, మీసాల రాజేశ్వరరావు, రాజనాల రామ్మోహనరావు, డా.జి.శాస్త్రి జంజాల, ధనికుల మురళి, పి.నాంచారయ్య, శ్రీరామమూర్తి, గొల్లు కృష్ణ, మన్నం రాజశేఖర్, నాగూర్, వేముల శ్రీనివాస్, సతీష్, భాగ్యలక్ష్మి, ఖుర్షిదా, గౌస్ తదితర నయకులు, కార్యకర్తలు ఈ విజయోత్సవంలో పాల్గొన్నారు.

## తండోపాతండాలుగా గంగమ్మ దర్శనానికి భక్తులు



**తిరుపతి, నేటి పత్రిక ప్రజావార్త :**

శ్రీ తాతయ్య గుంట గంగమ్మ జాతర సందర్భంగా తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష్, జిల్లా ఎస్పి ఇరువురు తమ కుటుంబ సభ్యులుతో కలసి, ఊరేగింపుగా విచ్చేసి గంగమ్మ తల్లికి భక్తి శ్రద్ధలతో సారె సమర్పించడం జరిగిందని స్థానిక ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం నగర పాలక సంస్థ మేయర్, జిల్లా ఎస్పీ తన కుటుంబ సభ్యులతో కలసి గంగ జాతర మూడవ రోజున శ్రీ తాతయ్య గుంట గంగమ్మ తల్లికి సారె సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగమ్మ ఆలయం వద్ద మీడియాతో మాట్లాడు తూ గంగమ్మను దర్శించుకోవడానికి భక్తులు తండోపాతండాలుగా గంగమ్మ దర్శనానికి వస్తున్నారుని తెలిపారు. ఊహకు అందనంత ఎత్తులో గంగమ్మ జాతర ఉత్సవాలు జరుగుతున్నాయని. తిరుమలలో జరిగే శ్రీవారి బ్రహ్మోత్సవాల తరహాలో మహాద్భుతంగా గంగమ్మ జాతర ఉత్సవాలు జరుగుతున్నని తెలిపారు. పట్టణ ప్రజలు కాకుండా చుట్టూ ప్రక్కల ప్రాంతాలు జిల్లాల, రాష్ట్రల నుండి భక్తులు తరలివస్తున్నారని తెలిపారు. తిరుపతి శ్రీ తాతయ్య గుంట గంగమ్మ జాతర ఊహకు అందని విధంగా గంగమ్మ జాతర జరుగుతోందని ప్రజలు సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నారు. బ్రహ్మోత్సవాల తరహాలో గంగమ్మ జాతర మహాద్భుతంగా జరుగుతుందని పునరుద్ఘాటించారు. ప్రజలు స్వచ్ఛందంగా భక్తి శ్రద్ధలతో గంగమ్మ తల్లికి సారె సమర్పిస్తున్నారు. గంగమ్మ జాతర ప్రాశస్త్యం, చరిత్ర, విశిష్టత గురించి ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లామన్న సంతృప్తి తమకు కలిగిందని, అందుకు అనుగుణంగానే భక్తులు కూడా పెద్ద సంఖ్యలో అమ్మవారి గుడికి విచ్చేస్తున్నారని తెలిపారు. పెద్ద ఎత్తున తోటి వేషధారణలతో శుక్రవారం మూడవ రోజు విచ్చేస్తూ అమ్మవారిని దర్శించుకుంటూ తమ భక్తిప్రపత్తులు చాటుతున్నారుని వివరించారు. అందుకే ఈ విషయంలో మాకు చాలా సంతృప్తికరంగా ఉందన్నారు. ప్రాచీన కలలు కనుమారుగున పడుతున్న సమయంలో గంగమ్మ జాతర సందర్భంగా మహా భారతం,రామాయణం పద్య,గేయ నాటకాలు, సాంస్కృతిక కార్యక్రమాలు 9 రోజుల పాటు రాత్రి 8 గంటలకు ఇందిరా మైదానం నందు గంగమ్మ ఆలయ నిర్వహుకులు నిర్వహించడం జరుగుతుందని ప్రజలు చూచి ఆనందించాలని చూచించారు. ఈ కార్యక్రమం లో శాసన మండలి సభ్యులు సిపాయి సుబ్రమణ్యం, నగర పాలక సంస్థ కమిషనర్ హరిత,సహాయ కమీషనర్ సునీత, డిప్యూటీ మేయర్లు అభినయ రెడ్డి, ముద్ర నారాయణ, ఆలయ పాలక మండలి చైర్మన్ గోపి యాదవ్,ఈఓ మునికృష్టయ్య,డాక్టర్ ముని శేఖర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాబావారి ఆశీస్సులతో ఉన్నత స్దానాలకు చేరుకోవాలి



**విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త :**

షిరిడీ సాయినాధుని ఆశీస్సులతో విద్యార్దులు ఉన్నత స్ధానాలకు చేరుకోవాలని ముత్యాలంపాడు శ్రీషిరిడీసాయిబాబా మందిర గౌరవ్యాధ్యక్షులు డాక్టర్ పూనూరు గౌతంరెడ్డి ఆకాంక్షించారు. స్ధానిక ముత్యాలంపాడు శ్రీషిరిడీ సాయిబాబా మందిరంలో ఆదివారం పదోతరగతి పరీక్షలలో అత్యుత్తమ మార్కులు సాధించిన పదోతరగతి విద్యార్ధుల అభినందన సత్కార కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని 590 మార్కులతో రాష్ట్రస్ధాయిలో పేరు తెచ్చిన ఏకేటీపీ స్కూల్ విద్యార్ది ఎన్ జోయల్ సుమన్,587 మార్కులు సాదించిన ఎం.జగదీష్‌లతో పాటు అత్యుత్తమ మార్కులు సాదించిన విద్యార్ధులు వారి తల్లితండ్రులను బాబావారి శేషవస్త్రం చిత్రపటంతో సత్కరించారు. తాము ప్రతీ ఏటా నగరపాలకసంస్ద పాఠశాల విద్యార్ధులకు ఆలయ కమిటీ ఆధ్వర్యాన పరీక్ష ఫీజులు చెల్లిస్తున్నామని బాబావారి ఆశీస్సులతో తాము ఫీజు చెల్లించిన విద్యార్ధులు అత్యుత్తమ మార్కులతో రాష్ట్రస్ధాయిలో ప్రతిభ చూపటం తమకు గర్వంగా ఉందన్నారు. అత్యుత్తమ మార్కులు సాదించిన విద్యార్ధులకు తాము అండగా నిలిచి జీవితంలో నిర్ధేశించుకున్న లక్ష్యాలు చేరుకునేందుకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. నగరపాలక సంస్ద పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అత్యధిక మార్కులు సాధించిన విద్యార్ధులు మాట్లాడుతూ బాబావారి ఆశీస్సులతో తాము ఇంత మంచి మార్కులు సాధించగలిగామని అన్నారు. కార్యక్రమంలో మందిర కార్యదర్శికుంచనపల్లి రవిశంకర్, కోశాధికారి మందలపర్తి సత్యశ్రీహరి, ప్రచార కార్యదర్శి పీ శ్రీనివాసరావు, ఏకేటీపీ, ఎస్‌బీదఅఎస్‌ఆర్‌ఎంసీ, ఏఎస్‌పీఎస్‌ఎంసీ, కేర్ అండ్ షేర్, జీఎస్‌ఆర్‌ఎంహెచ్ ఎస్, ఎంకే బేగ్ నగరపాలకసంస్ధ పాఠశాలలకు చెందిన ప్రదానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్ధులు పాల్గొన్నారు.

# 100 శాతం జీఈఆర్ రేషియో పెంపు దిశగా అడుగులు

**విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త :**

గ్రామ,వార్డు సచివాలయాల సేవలను వినియోగించుకొని రాష్ట్రవ్యాప్తంగా పాఠశాల స్థాయిలో 100% విద్యార్థుల స్థూల నమోదు నిష్పత్తి(జీఈఆర్)పై దృష్టి సారించాలని అన్ని జిల్లాల కలెక్టర్లు, విద్యాశాఖాధికారులను పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక పత్రికా ప్రకటనను విడుదల చేశారు. గ్రామ, వార్డు సచివాలయాల మధ్య పోటీని సృష్టించి తద్వారా ఆయా సచివాలయాల పరిధిలో 100% జీఈఆర్ సాధించి తమను తాము గర్వంగా ప్రకటించుకునేలా ఆ వ్యవస్థలను ప్రోత్సహించాలని సూచించారు. ప్రతి గ్రామ, వార్డు సచివాలయ పరిధిలో 1 సెప్టెంబర్, 2005 నుండి 31 ఆగస్టు, 2018 మధ్య జన్మించిన ప్రతి బిడ్డ 1 నుండి 12వ తరగతి వరకు చదివి ఉత్తీర్ణత సాధించారా లేదా అన్న విషయాన్ని పరిశీలించాలన్నారు.

ఏ ఒక్క విద్యార్థి కూడా పాఠశాల, కళాశాలల్లో చేరకుండా ఉండకూడదని, ప్రతి ఒక్కరూ విద్యను అభ్యసించేలా ప్రోత్సహించాలని ఆయన అధికారులను ఆదేశించారు. పిల్లల వారీగా ట్రాకింగ్, 100 శాతం జీఈఆర్ సాధించిన సచివాలయాల సంఖ్యపై పర్యవేక్షణ ద్వారా చేరికల నిష్పత్తిని రెండంచెల ప్రక్రియలలో సమీక్షించాలన్నారు. గ్రాస్ ఎన్ రోల్ మెంట్ రేషియో (జీఈఆర్) సాధించే క్రమంలో వాలంటీర్ల సేవలను ఉపయోగించుకోవాలని తదనుగుణంగా వారికి శిక్షణ అందించేందుకు కృషి చేయాలని అధికారులను ప్రవీణ్ ప్రకాష్ ఆదేశించారు. ప్రతి సచివాలయ పరిధిలోని వాలంటీర్ తమకు కేటాయించిన 50 గృహాల పరిధిలోని ఇళ్లను సందర్శించి 1 సెప్టెంబర్, 2005 నుండి 31 ఆగస్టు, 2018 మధ్య జన్మించిన పిల్లల వివరాలు సేకరించడం, 18 నుండి 23 సంవత్సరాల వయస్సు ఉన్న వారు కాలేజీలో చేరేలా చర్యలు చేపట్టడం ద్వారా 100 శాతం జీఈఆర్ సాధించేందుకు కృషి చేయాలన్నారు. అదే విధంగా పాఠశాల విద్యాశాఖ, ఇంటర్మీడియట్ బోర్డు, పాలిటెక్నిక్, ఐటిఐ పోర్టల్‌లో నమోదు చేసుకున్నారా లేదా అన్న విషయాన్ని పరిశీలించాలని పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ తెలిపారు.

పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను కార్పొరేట్ స్థాయిలో అందించేందుకు ప్రభుత్వం విద్యా రంగంలో విప్లవాత్మక సంస్కరణలు చేపట్టిందని, విద్యారంగానికి ఇస్తున్న ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ జీఈఆర్ పెంచేందుకు కృషి చేయాలన్నారు. వందశాతం అక్షరాస్యత, 100 శాతం జీఈఆర్ రేషియో పెంచే లక్ష్యంగా నిర్దేశించుకొని అధికారులు ఆ దిశగా అడుగులు వేయాలని పరిశీలించాలని పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ సూచించారు.

# వాట్స్ అప్ సందేశానికి స్పందించిన జేసీ



**రాజమహేంద్రవరం, నేటి పత్రిక ప్రజావార్త :**

నామవరం కు చెందిన అనాథ బాలుడు ఎమ్ చరణ్‌కుమార్ గురువారం ఆడుకుంటూ ప్రమాదవసాత్తు కాలువిరిగిన విషయం తెలుసుకుని రక్షణ వైద్య సేవలు అందించడం జరుగుతోందని, ఆరోగ్యశ్రీ ద్వారా అండగా నిలిచినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎన్.తేజ్ భరత్ పేర్కొన్నారు. శుక్రవారం దానవాయిపేటలోని విజయ్ హాస్పిటల్‌కు చేరుకొని బాబును జెసి పరామర్శించి, వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్‌భరత్ వివరాలు తెలుపుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కింద మెరుగైన వైద్యం అందించడం జరుగుతోందని అన్నారు. కొందరికి సరైన అవగాహన లేకపోవడం వల్ల ఆరోగ్యశ్రీ కార్డు పొందలేక పోతున్నారని తెలిపారు. మూడు రోజులలో అప్రూవల్ వస్తే ఆపరేషన్ చేస్తామన్నారని ఆసుపత్రి వర్గాలు చెప్పిన విషయాన్ని డిసిపిసి సభ్యులు అనంతరావు మెసేజ్ ద్వారా జాయింట్ కలెక్టర్ తేజ్‌భరత్‌కి తెలిపారు. ఆ మెసేజ్‌లో సదరు బాబు తల్లి తండ్రి లేని అనాథ అని చాల పేదరికంలో ఉన్నారని తెలియచేశారు. సదరు బాబు పరిస్థితికి చలించిన జాయింట్ కలెక్టర్ తేజ్ భరత్ వెంటనే తన ఉదారతను చాటుకున్నారు. వెనువెంటనే బాబుకు హాస్పిటల్‌లో చికిత్స చేయించమని, ఆరోగ్యశ్రీ రాకపోయినా అందుకు అయ్యే ఖర్చు మొత్తం తానే భరిస్తానని మెసేజ్‌లో తెలిపారు. వెంటనే అనంతరావు హుటాహుటిన విజయ హాస్పిటల్‌కు వెళ్లి అక్కడ ఏర్పాట్లు చేసి రాత్రికి ఆపరేషన్ పూర్తిచేయించారు. వైఎస్ఆర్ రోగ్యశ్రీ ద్వారా వైద్య సేవలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ తన వంతుగా ఆర్థిక సహాయం అందించారు. డిసిపిసి మెంబర్ గొట్టిముక్కల అనంతరావు, ఆరోగ్యశ్రీ డీసీ పి. ప్రియాంక, హాస్పిటల్ ఎండి డాక్టర్ రామారెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీలక్ష్మీ మహా యజ్ఞంలో పాల్గొన్న సీఎం జగన్

**విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త :**

సనాతన ధర్మ పరిరక్షణతోపాటు రాష్ట్రం సస్యశ్యామలంగా అభివృద్ధి చెందుతూ ప్రజలందరూ కల్యాణ సౌభాగ్యాలతో వర్ధిల్లాలని కాంక్షిస్తూ రాష్ట్ర ప్రభుత్వం దేవదాయ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నుంచి అష్టోత్తర శత కుండాత్మక చండీ, రుద్ర, రాజశ్యామల, సుదర్శన సహిత శ్రీలక్ష్మీ మహాయజ్ఞానికి శ్రీకారం చుట్టింది. విజయవాడ బందరు రోడ్డులోని ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో నిర్వహిస్తున్న ఈ యజ్ఞంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. ఉదయం 5గంటలకు మహామంగళ వాయిద్య హృద్య నాదం, భగవత్ ప్రీతిగా వేదస్వస్తి, గోపూజ, విఘ్నేశ్వర–విష్వక్సేన పూజలు, పుణ్యాహవచనం, దీక్షాధారణ, అజస్ర దీపారాధన తదితర కార్యక్రమాలు మొదలయ్యాయి. సీఎం జగన్ యజ్ఞ సంకల్పం తీసుకున్న అనంతరం మహాయజ్ఞం ప్రారంభమైంది. గోశాల వద్ద ప్రత్యేక పూజలు చేసిన సీఎం జగన్.. కపిల గోవుకు హారతి ఇచ్చారు. అనంతరం అఖండ దీపారాధనలో పాల్గొన్నారు. మే 17వ తేదీ బుధవారం వరకు 6 రోజులపాటు ఈ మహాయజ్ఞం కొనసాగనుండగా.. వైఖానసం, పాంచరాత్రం, శైవం, వైదిక స్మార్తం ఆగమాలతో ఏర్పాటు చేసిన నాలుగు ప్రధాన యాగశాలల్లో యజ్ఞాలు జరుగుతాయి. ఒక్కొక్క యాగశాలలో 27 కుండాల చొప్పున మొత్తం 108 కుండాలతో రుత్వికులు యజ్ఞ కార్యక్రమాలు నిర్వహిస్తారు. తొలి రోజు ఉదయం మినహా ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు.. సాయంత్రం 6 గంటల నుంచి 9 గంటల వరకు కొనసాగుతాయి. పవిత్ర సప్తనదీ, త్రి సముద్ర జలాలతో 1008 కలశాలతో విశేష అభిషేకాలు నిర్వహించనున్నట్టు దేవదాయ శాఖ వర్గాలు వెల్లడించాయి.



యజ్ఞ కార్యక్రమాలను భక్తులు వీక్షించేలా ఉమ్మడిగా యాగశాలల చుట్టూ 4 క్యూలైన్లను ఏర్పాటు చేశారు. యజ్ఞ కార్యక్రమాలను వీక్షిస్తూనే ఆ యాగశాల చుట్టూ ప్రదక్షిణ చేసేలా వీటిని తీర్చిదిద్దారు. వాటిలో ఒకటి వీఐపీల కోసం కేటాయించారు. రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాల ఆధ్వర్యంలో భక్తులకు రోజుకు ఒక ఆలయం చొప్పున ప్రసాదాల పంపిణీ చేపడుతున్నాయి. తొలిరోజు విజయవాడ దుర్గ గుడి ఆధ్వర్యంలో భక్తులకు పులిహోర, చక్రపొంగ లి పంపిణీ చేస్తారు. యజ్ఞం తొలిరోజున శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి, 13న ద్వారకా తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి, 14న అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామి, 15న శ్రీశైల శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి, 16న శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామి కల్యాణ మహోత్సవాలు జరుగుతాయి. 17వ తేదీన చివరి రోజు సీఎం జగన్ చేతుల మీదుగా విశాఖ శ్రీ శారదా పీఠాధిపతి స్వ రూపానందేంద్ర, పీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర అన్వయంతో మహా పూర్ణాహుతితో యజ్ఞ కార్యక్రమాలు ముగుస్తాయి.

# విజయవంతంగా ముగిసిన జర్నలిస్టుల ఉచిత హెల్త్ క్యాంపు



**విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త :**

జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చిందని సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ తుమ్మా విజయ్‌కుమార్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖల సౌజన్యంతో విజయవాడలోని ఆంధ్రా లయోలా ఇంజినీరింగ్ కాలేజ్‌లో జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యుల కోసం మే 13, 14 తేదీల్లో నిర్వహించిన క్యాంపులో 1,200 మంది జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొని అవసరమైన వైద్య సేవలు పొందారన్నారు.

తొలిరోజు వైద్య పరీక్షలకు, రెండో రోజు వైద్యులచే కన్సల్టేషన్‌కు భారీ ఎత్తున జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులు హాజరై 22 ప్రముఖ ఆస్పత్రులకు చెందిన అనుభవజ్ఞులైన వైద్య బృందంచే వైద్య సేవలు పొందారని వెల్లడించారు. ఉచిత వైద్య ఆరోగ్య శిబిరంలో మామోగ్రామ్, హృద్రోగ సంబంధిత టెస్ట్‌లు, ఈసీజీ, 2డీఎకో, ట్రేడ్ మిల్ టెస్ట్(టిఎంటీ), అల్ట్రా సౌండ్ స్కానింగ్, సీబీపీ, లివర్ పంక్షన్ టెస్ట్, లిపిడ్ ప్రొఫైల్ టెస్ట్, థైరాయిడ్, డయాబెటిక్ టెస్ట్‌లు, ఎక్స్‌రే, కళ్లు, డెంటల్ పరీక్షలు వంటి తదితర 17 రకాల వైద్య పరీక్షలు నిర్వహించామన్నారు. ముందుగానే ఆరోగ్య సమస్యలను గుర్తించి పరిష్కరించుకోవడం ద్వారా జర్నలిస్టులు మరింత మెరుగైన జీవితాన్ని కొనసాగించాలన్నదే తమ తపన అన్నారు. కుటుంబ సమస్యలు పక్కనబెట్టి, ఆరోగ్య సమస్యలు ఫణంగా పెట్టి సమాజహితం కోసం పనిచేసే జర్నలిస్టుల ఆరోగ్యాలు బాగుండాలని కమిషనర్ ఆకాంక్షించారు.

హెల్త్ క్యాంపులో నిర్ధారిత పరీక్షలు చేసిన పిదప అత్యవసర వైద్య సేవలు, దీర్ఘకాలిక వ్యాధులకు వైద్య సాయం పొందాల్సి వస్తే ఆరోగ్యశ్రీ అనుబంధిత ఆస్పత్రుల(రిఫరల్ హాస్పిటల్)కు వెళ్లడానికి జర్నలిస్ట్ హెల్త్ కార్డు తప్పనిసరి కావున కొత్తగా అక్రిడిటేషన్ కార్డులు పొందిన జర్నలిస్టులు హెల్త్ కార్డు పొందడానికి వీలైనంత త్వరగా రూ.1,250 చెల్లిస్తే, దీనికి ప్రభుత్వం తరపున మరో రూ.1,250 చెల్లిస్తామని ఆయన తెలిపారు.

ఈ సందర్భంగా వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరి ఎం.టి.కృష్ణబాబు రెండో రోజు కూడా హెల్త్ క్యాంపును సందర్శించి వైద్యులు అందిస్తున్న వైద్యసాయాన్ని స్వయంగా పరిశీలించారు. ఈ భారీ స్పందనతో భవిష్యత్‌లో రాష్ట్రంలోని మరిన్ని ప్రాంతాల్లో జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తామని కృష్ణబాబు తెలిపారు.

జర్నలిస్టుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేసిన ఉచిత హెల్త్ క్యాంపును వినియోగించుకున్న జర్నలిస్టులు ఈ సందర్భంగా కమిషనర్ తుమ్మా విజయ్‌కుమార్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. క్యాంపులో నిరంతరాయంగా వైద్య సేవలందించిన ఆరోగ్యశ్రీ సిబ్బంది మరియు పాల్గొన్న 22 ఆస్పత్రుల యాజమాన్యాలు, సిబ్బందికి ప్రత్యేకంగా కమిషనర్ కృతజ్ఞతలు తెలిపారు.

రెండు రోజుల పాటు హెల్త్ క్యాంపులో జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు వైద్య సేవలందించిన 22 ఆస్పత్రుల యాజమాన్యానికి డా.వైఎస్సార్ ఆరోగ్య శ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ సీఈవో హరీంద్రప్రసాద్ చేతుల మీదుగా మెమెంటోలు అందజేశారు.

## తనిఖీల పేరుతో వేధింపులు

విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త :

తనిఖీల పేరుతో రాష్ట్రంలో ఉన్న ఓకేషనల్ కళాశాలల యాజమాన్యాలను ప్రభుత్వం వేధింపులకు గురిచేస్తోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఓకేషనల్ జూనియర్ కళాశాలల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి శాంతికుమార్ ఆవేదన వ్యక్తంచేశారు. శనివారం నగరంలోని ఒక హోటల్‌లో అసోసియేషన్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా లక్షలాది రూపాయలు వసూలు చేస్తూ కనీస సౌకర్యాలు కల్పించని కార్పొరేట్ కళాశాలలకు ఇంటర్ బోర్డు కొమ్ముకాస్తుందని ఆరోపించారు. ఎక్కువ మొత్తల్లో ఫీజులు చెల్లించలేని గ్రామీణ ప్రాంతాల్లోని బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పిస్తున్న ఓకేషనల్ కళాశాల పై తరచుగా ఇన్స్పెక్షన్ పేరుతో దాడులు చేయడం దారుణమని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఇన్స్పెక్షన్‌లు రద్దు చేసి కళాశాలల ఉనికిని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెం ట్ బొంతు బాలరాజు, కార్యదర్శి అయితా బత్తుల బుజ్జి దొర, కోశాధికారి నక్కా నాగేంద్ర ప్రసాద్, డాక్టర్ రామకృష్ణ, శ్రీనివాసరావు, లింకన్, దేవదానం, మోజెస్, జె వి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ నీలం సంజీవరెడ్డి రాష్ట్ర పురస్కారాల ప్రధాన కార్యక్రమం

**తిరుపతి, నేటి పత్రిక ప్రజావార్త :**

ఆంధ్రప్రదేశ్ ప్రథమ ముఖ్యమంత్రిగా, లోక్‌సభ స్పీకర్‌గా, కేంద్ర మంత్రిగా, ఆరవ భారత రాష్ట్రపతిగా విశేషమైన సేవలందించిన డాక్టర్ నీలం సంజీవరెడ్డి 110వ జయంతి సందర్భంగా భారత గ్రామీణ అధ్యయనం మరియు పరిశోధన అకాడమీ (అగ్రశ్రీ) ఈనెల 19వ తేదీన సాయంత్రం 4 గంటలకు తిరుపతిలోని హోటల్ బ్లిస్ దర్బార్ సమావేశ మందిరంలో డాక్టర్ నీలం సంజీవరెడ్డి స్మారక ఉపన్యాసం మరియు డాక్టర్ నీలం సంజీవరెడ్డి రాష్ట్ర పురస్కారాల ప్రధాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు అగ్రశ్రీ సంచాలకుడు డాక్టర్ డి. సుందరరామ్ పత్రిక ప్రకటనలో తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉపసభాపతిగా పనిచేసిన డాక్టర్ మండలి బుద్ధ ప్రసాద్, డాక్టర్ నీలం సంజీవరెడ్డి ప్రథమ స్మారకోపన్యాసం చేస్తారని, అలాగే డాక్టర్ నీలం సంజీవరెడ్డి విశిష్ట రత్న రాష్ట్ర పురస్కారాన్ని స్వీకరిస్తారని డాక్టర్ సుందరరామ్ వివరించారు. భారత గ్రామీణ అధ్యయనం మరియు పరిశోధన అకాడమీ (అగ్రశ్రీ) వ్యవస్థాపక అధ్యక్షుడు మరియు లోక్‌సభ విశ్రాంత ప్రధాన కార్యదర్శి డాక్టర్ సుభాష్ కశ్యప్ అధ్యక్షతన జరిగిన డాక్టర్ నీలం సంజీవరెడ్డి రాష్ట్ర పురస్కారాల న్యాయ నిర్ణేతల మండలి సమావేశంలో ఈ క్రింది వారిని పురస్కారాలకు ఎంపిక చేసినట్లు కన్వీనర్ డాక్టర్ డి.సుందరరామ్ వివరించారు. ఆంధ్రప్రదేశ్ మాజీ ఉపసభాపతి మరియు రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ మండలి బుద్ధ ప్రసాద్ (విశిష్ట రత్న), ఆంధ్ర ప్రదేశ్ పరిపాలన ట్రిబ్యునల్ మాజీ అధ్యక్షుడు మరియు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి మాజీ న్యాయమూర్తి డాక్టర్ జి.ఎతిరాజులు (న్యాయ శిరోమణి), అన్నమాచార్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మరియు గౌరవ ప్రధాన కార్యదర్శి డాక్టర్ చొప్ప గంగిరెడ్డి (విద్యా శిరోమణి), సిమ్స్ యూనివర్సిటీలో ప్రముఖ కార్డియాలజిస్ట్ ఆచార్య డి.రాజశేఖర్ (వైద్య శిరోమణి), మరియు పశ్చిమగోదావరి జిల్లా పంచాయతీ అధికారి శ్రీ జీ.వీ.కే. మల్లికార్జునరావు (పంచాయతీరాజ్ శిరోమణి) రాష్ట్ర పురస్కారాలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ నీలం సంజీవరెడ్డి 110వ జయంతి సందర్భంగా అగ్రశ్రీ ప్రచురించిన విశేష సంచికను ఆవిష్కరించనున్నట్లు డాక్టర్ డి సుందరరామ్ తెలియజేశారు.

# నగరంలో సినీ నటి హనీ రోజ్ సందడి

**విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త:**



విజయవాడ నగరంలో సినీ నటి హనీ రోజ్ సందడి చేశారు. దేవి పవిత్ర గోల్డెన్ డైమండ్స్ షోరూమ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన బ్రైడల్ విభాగాన్ని ఆమె లాంఛనంగా ప్రారంభించారు. ప్రతి శుభకార్యానికి రకరకాల బంగారు ఆభరణాలు వజ్రభారణాలు కోసం ఎక్కువ షాప్స్ తిరిగే అవసరం లేకుండా చూడగానే ఆకట్టుకునే కలెక్షన్స్‌ని మహిళలు కోసం దేవి పవిత్ర షోరూం ఏర్పాటు చేయటం హర్షణీయమన్నారు. నగరంలోని జైహింద్ కాంప్లెక్స్‌నందు దేవి పవిత్ర గోల్డ్ అండ్ డైమాండ్స్ షోరూంలో నూతనంగా ఏర్పాటుచేసిన బ్రెయిడల్ విభాగాన్ని ఆదివారం సినీ నటి హనీ రోజ్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... చూడగానే ఆకట్టుకునే కలెక్షన్స్‌ని మా మహిళలు కోసం ఏర్పాటు చేసిన దేవి పవిత్రషోరూం అధినేతలు వి.సుధాకర్, కే.రాజేష్, వి.జగదీశ్, బ్రహ్మేంద్ర, నాగరాజు, మురళిలకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. విజయవాడ నగరం అంటే తనకు చాలా ఇష్టం అని... ఇక్కడ అభిమానులు చూపించే ప్రేమ మరువలేనిదనీ హర్షం వ్యక్తం చేశారు. షోరూంలో ఉన్న బ్రెయిడల్ కలెక్షన్స్ చాలా అద్భుతంగా ఉన్నాయనీ వెల్లడించారు. డైమండ్ సెట్ తాను ధరించి చూశాను చాలా బాగుందన్నారు.

తాను తప్పక దేవి పవిత్ర గోల్డ్ అండ్ డైమండ్ షోరూంలో డైమాండ్స్ కచ్చితంగా కొనుగోలు చేస్తానని వెల్ల డించారు.విజయవాడ మహిళలు తప్పక విచ్చేసి డైమండ్ కలెక్షన్‌లు వీక్షించి కొనుగోలు చేయవలసిందిగా ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా షోరూం అధినేత రాజేష్ మాట్లాడుతూ తమ కస్టమర్లకు ఎప్పటికప్పుడు నూతనమోడల్స్, నాణ్యత, మన్నికతో బంగారు, వజ్ర ఆభరణాలను అందిస్తున్నామని వివరించారు. వివాహాది శుభకార్యాల కోసం బంగారు వజ్రా భరణాలు కొనుగోలు చేసే వారికి సమయం కలిసి వచ్చేలా ప్రత్యేక బ్రైడల్ విభాగాన్ని ఏర్పాటుచేసినట్లు తెలిపారు. తమ వద్ద రాజసం ఉట్టిపడే విక్టోరియన్ కలెక్షన్స్‌తో పాటు పోల్కి డైమండ్స్, నగిషీ, కుందన బ్రైడల్ జ్యూయలరీ అందుబాటులో ఉన్నాయన్నారు. రానున్న పెళ్లిళ్ల సీజన్లో దృష్టిలో ఉంచుకుని వెరైటీ డిజైన్లతో ఆభరణాలను రూపొందించి అందుబాటులో ఉంచినట్లు వివరించారు. ఈ అవకాశాన్ని విజయవాడ పరిసర ప్రాంత ప్రజల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో షోరూం అధినేతలు వి.సుధాకర్, వి.జగదీశ్, బ్రహ్మేంద్ర, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# "వార్దీ నహీ యే కాల్ హై" సిటిజన్స్ గాలెంట్ వారియర్ అవార్డు-2023 అందుకున్న దక్షిణ మధ్య రైల్వే ఆర్‌పిఎఫ్ కానిస్టేబుల్ సరళ

**విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త :**



దక్షిణ మధ్య రైల్వే ఆర్‌పిఎఫ్ కానిస్టేబుల్ సరళకు "వార్దీ నహీ యే కాల్ హై" సిటిజన్స్ గాలంట్ వారియర్ అవార్డు 2023తో పాటు నగదు పురస్కారం లభించింది. భారత మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ చేతుల మీదుగా రూ.50,000 అందుకున్నారు. కానిస్టేబుల్ సరళ ప్రస్తుతం నిజామాబాద్ రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. రైలు ప్రయాణికులను రక్షించడంలో ఆమె తీసుకున్న సమయస్ఫూర్తితో వ్యవహరించిన తీరుకు ఆమెకు ఈ ప్రతిష్టాత్మక అవార్డు లభించింది. 9 మార్చి, 2022న సుమారు 11.08 గంటలకు రైలు నెం.17057 దేవగిరి ఎక్స్‌ప్రెస్ ప్లాట్‌ఫారమ్ నెం.01పైకి వస్తుండగా, ఒక మహిళా ప్రయాణికురాలు నడుస్తున్న రైలులో దిగడానికి ప్రయత్నిస్తూ బ్యాలెన్స్ తప్పి ప్లాట్‌ఫారమ్ మధ్య ఉన్న గ్యాప్‌లో పడిపోయింది. ఈ ఘటనను గమనించిన సరళ అప్రమత్తమై ఆమెను వేగంగా ప్లాట్‌ఫారమ్‌పైకి వెనక్కి లాగింది. దీంతో ఆమెకు ఎటువంటి గాయం లేకుండా ఒక విలువైన ప్రాణాన్ని కాపాడింది. అలాగే 19 సెప్టెంబర్, 2022న సుమారు 20:00 గంటలకు రైలు నంబర్ 16004లో ప్రయాణించడానికి నిజామాబాద్ రైల్వేస్టేషన్‌కు వచ్చిన మరో మహిళా ప్రయాణీకురాలిని ఆమె రక్షించింది. నడుస్తున్న రైలు నుంచి కిందకు దిగేందుకు ప్రయత్నించి ప్లాట్‌ఫారమ్‌కు, నడుస్తున్న రైలుకు మధ్య ఉన్న గ్యాప్‌లో పడిపోయింది. ఇది చూసిన వెంటనే సరళ మరో కానిస్టేబుల్‌తో కలిసి ఆమెను రక్షించింది. ఈ విధంగా మహిళా కానిస్టేబుల్ రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ యొక్క ఇమేజ్ & నైతికతను పెంచారు. విధి నిర్వహణలో సరళ చూపిన ధైర్యం మరియు తక్షణ ప్రతిస్పందన ద్వారా ఇద్దరు మహిళా ప్రయాణికుల ప్రాణాలను కాపాడింది మరియు ప్రతిష్టాత్మకమైన సిటిజన్స్ గాలంట్ వారియర్ అవార్డుకు ఎంపిక చేయబడింది. ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ సరళను అభినందించారు. సరళ తన విధినిర్వహణలో సమయస్ఫూర్తి రైలు ప్రయాణికుల ప్రాణాలను కాపాడటానికి దారితీసిందని ఆమె ధైర్యసాహసాలు మరియు చురుకుదనాన్ని జనరల్ మేనేజర్ ప్రశంసించారు. ఇటువంటి క్రియలు మన రైల్వే రక్షణ దళం యొక్క ధైర్యాన్ని పెంపొందించడమే కాకుండా ఇతర రైల్వే సిబ్బందిని కూడా అలాంటి ప్రయత్నాలను చేపట్టడానికి ప్రోత్సహిస్తుందన్నారు. మాజీ రాష్ట్రపతి రాంనాథ్ కోవిద్ చేతుల మీదుగా ఈ ప్రతిష్టాత్మక అవార్డును అవుట్ టీం సభ్యులు అందుకోవడం అలాగే జోన్‌కు కూడా గర్వకారణమని ఆయన అన్నారు.

Printed, Published and Owned by KONDURI SRINIVASARAO, Printed at M/s Arunodaya Note Book Manufacturers Pvt Ltd, D.NO: 33-5-9 Pupullah Street, Seetharampuram, VIJAYAWADA, Krishna District, Andhra Pradesh and Published From H.No: 24-9/1-148, Ramanagar, Ramakoti Maidanam, Bavajipeta 1st Line cross, VIJAYAWADA Krishna District Andhra Pradesh.
Editor Konduri Srinivasarao, RNI Title APTEL/2021/80559, Phone :9948877444, Email id: konduri999@gmail.com